దోమల నివారణకు చర్యలు చేపట్టండి

- ప్రతి రోజూ ఫీవర్ సర్వే చేపట్టాలి
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్

కోర్టు రిజర్వాయర్‌లో నీటి నాణ్యతను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి కర్ణన్

కార్పొరేషన్/ విద్యానగర్, ఆగస్టు 6: డెంగ్యూ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్‌తో పాటు ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రతి సబ్ సెంటర్‌లో ర్యాపిడ్ టెస్టులు నిర్వహించాలని, ప్రతిరోజూ ఫీవర్ సర్వే చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు, పాథాలజీ కేంద్రాల ద్వారా నిర్ధారించే డెంగ్యూ కేసుల గురించి తెలుసుకొని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రోగులకు అవసరం మేర రక్తాన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మంచినీటిని ఎప్పటికప్పుడు పరీక్షించాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. కరీంనగర్ స్మార్ట్‌సిటీ బాగా అభివృద్ధి సాధించిందని, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అంతకుముందు కోర్టు సమీపంలోని మంచినీటి ట్యాంకు వద్ద నీటి సరఫరా లోలెవల్, హైలెవల్, గ్రావిటీ వివరాలను మేయర్ ద్వారా తెలుసుకుని, క్లోరోస్కోప్ ద్వారా ట్యాంకులోని నీటి సాంద్రతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ వై సునీల్‌రావు, డీఆర్డీవో శ్రీధర్, డీపీవో రవీందర్, జిల్లా వైద్యాధికారి సుజాత, అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి పాల్గొన్నారు.

పనులు వేగంగా పూర్తి చేయాలి: మేయర్

కార్పొరేషన్, ఆగస్టు 6: రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు సాధించుకొని విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల్లోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. మంగళవారం 32వ డివిజన్ కట్టరాంపూర్‌లో రూ. 28 లక్షలతో చేపట్టనున్న సీసీ డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అలాగే స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గిద్దెపెరుమాండ్ల టెంపుల్ సమీపంలో గల రాంపూర్ మంచినీటి రిజర్వాయర్‌ను సందర్శించారు. రిజర్వాయర్‌లో మంచినీటి వాల్స్ తనిఖీ చేసి నీటి నాణ్యత శాంపిల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మర్రి భావనాసతీశ్, పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం కార్యక్రమం విజయవంతం చేయాలి

స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పలు విభాగాల అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కుక్కల బెడద నివారణ చర్యల కరపత్రాలు, సూచిక బోర్డులను ఆవిష్కరించారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ వేణు మాధవ్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు అధికారుల నియామకం

కార్పొరేషన్, ఆగస్టు 6: ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లకు ప్రత్యేకంగా 60 మంది వార్డు అధికారులను నియమించారు. వీరు ఆయా డివిజన్లలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలను చేపట్టి విజయవంతం చేయాలని ఉన్నతాధికారులు పేర్కొన్నారు.

మేయర్‌ను కలిసిన అదనపు కమిషనర్

కార్పొరేషన్, ఆగస్టు 6: నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సువార్త మంగళవారం మేయర్ చాంబర్‌లో మేయర్ యాదగిరి సునీల్ రావును మర్యాద పూర్వకంగా కలిశారు. మేయర్‌కు పూల మొక్క అందజేశారు.

ఘనంగా జయశంకర్ సర్ జయంతి

కలెక్టరేట్/ కార్పొరేషన్/విద్యానగర్/రాంనగర్/తెలంగాణచౌక్/హుజూరాబాద్ రూరల్/సైదాపూర్/శంకరపట్నం/కరీంనగర్ రూరల్/ వీణవంక/ కొత్తపల్లి/చిగురుమామిడి/రామడుగు/ గంగాధర/ చొప్పదండి/ తిమ్మాపూర్/మానకొండూర్ రూరల్, ఆగస్టు 6: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ.జయశంకర్ సర్ జయంతి వేడుకలను మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జయశంకర్ చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, స్వరాష్ట్ర ఉద్యమానికి జయశంకర్ చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాశ్ పాల్గొన్నారు.


జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నాయకులు

- నగరంలోని జయశంకర్ విగ్రహానికి మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నగరపాలక సంస్థలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మేయర్ యాదగిరి సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, అదనపు కమిషనర్ సువార్త, అస్టిసెంట్ కమిషనర్ వేణుమాధవ్, ఎస్ఈ రాజ్‌కుమార్, పలువురు పాలకవర్గ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.
- నగరంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో జయశంకర్ చిత్రపటానికి దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ గుండా వీరారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆర్ఎంవోలు డాక్టర్ శోభారాణి, డాక్టర్ నవీన, ఏడీ షమీమ్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని కమిషనరేట్ పోలీసు కార్యాలయంలో జయశంకర్ చిత్రపటం వద్ద సీసీఆర్బీ ఏసీపీ విజయ్ కుమార్, సీపీవో ఏవో మునిరామయ్య, రిజర్వు ఇన్‌స్పెక్టర్ శ్రీధర్‌రెడ్డి పూలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇతర పోలీస్ అధికారులతో పాటు, సీపీవోకు చెందిన మినిస్టీరియల్ అధికారులు పాల్గొన్నారు.
- జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ఆచార్య జయశంకర్ జయంతి వేడుకల్లో ఆయన చిత్రపటానికి ఆర్ సుచరిత పూలమాల వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ఆర్ఎంలు భూపతిరెడ్డి, సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ చంద్రయ్య, డీఎంలు మల్లయ్య, విజయమాధురి పాల్గొన్నారు. నగరంలోని ఆచార్య జయశంకర్ విగ్రహానికి రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు పూలమాల వేసి నివాళులర్పించారు.
- విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను కమాన్ చౌరస్తా వద్ద గల వోపా కార్యాలయంలో నిర్వహించారు. నాయకులు విష్ణువర్ధన్, హరిహరాచారి, సత్యనారాయణాచారి పాల్గొన్నారు.
- నగరంలోని జయశంకర్ విగ్రహానికి టీఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మణరావు, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, అర్బన్ అధ్యక్షుడు హర్మిందర్‌సింగ్ తదితరులున్నారు.
- హుజూరాబాద్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ కళాశాల, సింగాపూర్ వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జయశంకర్‌కు నివాళులర్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, కమిషనర్ సమ్మయ్య, వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రజిత, కౌన్సిలర్లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.
- సైదాపూర్ మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు పలు గ్రామాల్లో ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరి, డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి, ఎంపీవో బషీరొద్దీన్, ప్రిన్సిపాల్ మహేందర్‌కుమార్ తదితరులు ఉన్నారు.
- శంకరపట్నం మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ అసోసియేషన్, తాడికల్ జీపీలో అధికారులతో పాటు మొలంగూర్ తదితర పాఠశాలల్లో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, హెచ్ఎం నీరజ, సంఘం నాయకులు ఊకంటి మధూకర్, జక్కోజు రమేశ్, దేవరాజు, రవీంద్రాచారి, సంతోష్, దామోదర్, శ్రీనివాస్, కృష్ణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.
- కరీంనగర్ మండలం నగునూర్‌లోని సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ మాలతి ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. సమత, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ డి. శ్రీహరి, ఎస్. పద్మజ, ఈ వెంకటేశ్వర్లు, పి. శంకరయ్య, విద్యార్థినులు పాల్గొన్నారు. బొమ్మకల్ గ్రామ పంచాయతీలో బొమ్మకల్ ప్రత్యేకాధికారి తహసీల్దార్ సీహెచ్ రాజు, నగునూర్ గ్రామపంచాయతీలో ఎంపీడీవో సంజీవ రావు, దుర్శేడ్‌లో గ్రామ ప్రత్యేకాధికారి డాక్టర్ రామ కృష్ణ జయశంకర్‌కు నివాళులర్పించారు.
- వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం.పులి అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు రామోజు రాజకుమార్ ఆధ్వర్యంలో జయశంకర్‌కు నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గీకురు రవీందర్, బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు రామోజు రాజకుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు చిట్టిమల్ల రవీందర్, గునుకుల రాజేశ్వర్ రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు గుగ్గిళ్ల వేణుగోపాల్, సదాచారి, బాలకృష్ణ, వెంకటాచారి, కుమారస్వామి, గొల్లపల్లి సత్యనారాయణ, తిరుపతి, నరేశ్, మల్లేశం, సదాచారి, సత్యనారాయణ, చింతపూల వెంకన్న, కొమురయ్య, నాగరాజు పాల్గొన్నారు. ఇందుర్తి గ్రామంలో విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు చెల్పూరి విష్ణుమాచారి, ప్రధాన కార్యదర్శి మంతెన సాంబమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్తయ్య, సాంబమూర్తి, మహేందర్, కుమార్, ఉత్తమాచారి, శ్రీనివాస్, రవీంద్రాచారి, రమేశ్, లక్ష్మణ్, విద్యాసాగర్, మహేంద్రాచారి పాల్గొన్నారు.
- రామడుగు మండలం గోపాల్‌రావుపేట ఉన్నత పాఠశాలలో జయశంకర్ జయంతి వేడుకలకు రామడుగు, చొప్పదండి, గంగాధర, కొత్తపల్లి మండలాల విద్యాధికారి అంబటి వేణుకుమార్ ముఖ్య అతిథిగా హాజరై నివాళులర్పించారు. ఇన్‌చార్జి హెచ్ఎం శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో, గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో జయశంకర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోల రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళులర్పించారు.
- మానకొండూర్ తహసీల్ కార్యాలయంలో జయశంకర్ జయంతి వేడుకల్లో తహసీల్దార్ బండి రాజేశ్వరి, నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, గిర్దావర్లు ప్రవీణ్ కుమార్, జయ లక్ష్మి, సర్వేయర్ మానిక, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్‌లో చేనేత దినోత్సవం

కలెక్టరేట్, ఆగస్టు 6 : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్‌లో చేనేత వేడుకలు నిర్వహించనున్నట్లు చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకుడు ఎస్.చరణ్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమంలో నేత కార్మికుల సంక్షేమానికి చేపట్టిన పలు పథకాలపై వివరించనున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని చేనేత కార్మికులు కార్యక్రమం నిర్వహించే కలెక్టరేట్ సమావేశమందిరానికి ఉదయం 9.45గంటల వరకే చేరుకోవాలని సూచించారు.

ప్రభుత్వ దవాఖానల్లో వైద్యులను నియమించాలి

హుజూరాబాద్ రూరల్, ఆగస్టు 6: హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ దవాఖానల్లో సరిపడా వైద్యులు, వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు కోరారు. ఏరియా దవాఖానలో వైద్యుల కొరతపై 'సగం మందే డాక్టర్లు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు, ఏరియా హాస్పిటల్‌తో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ దవాఖానలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యంతోపాటు మందులు కూడా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతిని కోరినట్లు ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి దవాఖానలకు అవసరమయ్యే నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

కిమ్స్ పీజీ కళాశాలలో సంతకం దినోత్సవం

కొత్తపల్లి, ఆగస్టు 6 : రేకుర్తిలోని కిమ్స్ పీజీ కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం సంతకం దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఎంబీఏ (2022-2024) బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, విద్యా సంస్థల వైస్ చైర్మన్ పి.సాకేత్ రామారావు హాజరై మాట్లాడారు. ఎంబీఏ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తయారు చేసిన ప్రత్యేక టీ షర్ట్‌పై ఆయన తొలి సంతకం చేశారు. వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణ మోహన్‌రావు, బోధన సిబ్బంది అనిల్, సందీప్, కళ్యాణ్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఐసీ నూతన పాలసీల పోస్టర్ ఆవిష్కరణ

విద్యానగర్, ఆగస్టు 6: ఎల్ఐసీ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నూతనంగా తీసుకువచ్చిన యువ టర్మ్, యువ క్రెడిట్, యువ డిజిటర్మ్, యువ డిజి క్రెడిట్ పాలసీల పోస్టర్లను మంగళవారం కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్వీ ప్రసాద్ రావు కరీంనగర్ డివిజన్ ఆఫీస్ కార్యాలయ ఆవరణలో లాంఛనంగా ఆవిష్కరించారు. అతి తక్కువ ప్రీమియంతో అత్యధిక బీమా రక్షణతో రూపొందించిన ఈ పాలసీలను 18 నుంచి 45 సంవత్సరాల్లోపు వయస్సు ఉన్న ఎవరైనా వీటిని ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో తీసుకోవచ్చని తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేశ్ ఖన్నా, ప్రొడక్ట్ మేనేజర్ బీ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విద్యానగర్, ఆగస్టు 6: లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో 19వ డివిజన్‌లోని బేడ బుడగ జంగాల కాలనీ రేకుర్తిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ ఎడుల్ల రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. శిబిరంలో వంద మందికి డయాబెటిక్, బీపీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మానవాడ శంకర్, కార్యదర్శి నల్గొండ గిరిధర్ రావు, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ పాశం నరసింహారెడ్డి, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుకూరి రాములు, సభ్యులు గోనిచంద్రారెడ్డి, సుంకుదేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

అల్ఫోర్స్‌లో కల్చరల్ ఫెస్ట్

జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభిస్తున్న విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 6 : జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం సాయంత్రం 'యూఫోరియా' పేరుతో నిర్వహించిన కల్చరల్ ఫెస్ట్ అలరించింది. ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు ఏకాగ్రతతో ప్రణాళికాబద్ధంగా అధ్యాపకులు బోధించిన విషయాలను సమగ్రంగా సాధన చేసి విజయానికి చేరువ కావాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతుందని, విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన అంధుల సంగీత విభావరి

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 6 : జిల్లా కేంద్రంలోని భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్‌లో అంధ కళాకారులతో సంగీత విభావరి నిర్వహించగా, దైవ సంబంధమైన, ప్రేరణాత్మకమైన దేశభక్తి గీతాలతో విద్యార్థులను అలరించారు. ఎదుటివారిపై విద్యార్థుల్లో ప్రేమ, దయ, కరుణ పెంపొందించాలని, అటువంటి సదుద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు విద్యా సంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు తమ విరాళాన్ని అంధ కళాకారులకు అందజేశారు. ఇక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఈఈగా ఎంపికైన రంగశాయిపల్లివాసి

రామడుగు, ఆగస్టు 6: మండలంలోని రంగశాయిపల్లి గ్రామానికి చెందిన వేముల నవీన్ ఇటీవల టీజీపీఎస్సీ వెల్లడించిన ఏఈఈ పరీక్షా ఫలితాల్లో మిషన్ భగీరథ ప్రాజెక్టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఎంపికయ్యాడు. తల్లిదండ్రులు మొగిలి, నిర్మల కష్టపడి చదివించగా.. నవీన్ ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటూ ఉద్యోగానికి సన్నద్ధమై విజయం సాధించాడు. ఈ సందర్భంగా నవీన్‌ను గ్రామస్తులు అభినందించారు.

బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఢీ: ఒకరు మృతి

గంగాధర, ఆగస్టు 6: కొండన్నపల్లి వద్ద కరీంనగర్ జగిత్యాల జాతీయ రహదారిపై మంగళవారం ఆర్టీసీ బస్సు, ఆయిల్ ట్యాంకర్ ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు కథనం మేరకు.. కరీంనగర్ 2 డిపోకు చెందిన బస్సు (టీఎస్ 02 యూబీ 7794 నంబర్) ప్రయాణికులతో చిల్వాకోడూర్ నుంచి కరీంనగర్‌కు బయలుదేరగా, అదే సమయంలో ఆయిల్ ట్యాంకర్ (జీజే 06 ఏఎక్స్ 7548) జగిత్యాల వైపు వెళ్తున్నది. రెండు వాహనాలు కొండన్నపల్లి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్రంగా గాయపడిన ట్యాంకర్ డ్రైవర్ అఫ్సర్ ఆలం(26) క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో స్థానికులు అతి కష్టం మీద బయటికి తీశారు. సీపీఆర్ ద్వారా బతికించడానికి స్థానికులు ప్రయత్నించగా అప్పటికే అతడు మృతి చెందాడు. బస్సు డ్రైవర్, కండక్టర్‌తో పాటు, 12 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. కాగా, బస్సు వెనుకగా వస్తున్న టాటా ఏస్ ట్రాలీ ఆటోకు బస్సు వెనుక భాగం ఢీకొట్టగా జగిత్యాల జిల్లా బీర్‌పూర్‌కు చెందిన ఆటో డ్రైవర్ వెంకటేశంకు కాలు విరిగింది. గాయపడిన వారిని 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తీసుకువెళ్లారు. మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం కరీంనగర్‌కు తరలించారు. బస్సు, లారీలు రెండూ రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ కాగా, పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. ఎస్ఐ కిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు జేసీబీతో రోడ్డుకు అడ్డంగా ఉన్న బస్సు లారీ, ఆటోను తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

మద్యం దుకాణంలో చోరీ

- మరో వైన్స్‌లో దొంగతనానికి యత్నం

రాంనగర్, ఆగస్టు 6: నగరంలోని కోతి రాంపూర్‌లో హైదరాబాద్ ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న ఓ మద్యం దుకాణంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. అక్కడికి సమీపంలోని మరో వైన్స్‌లో చోరీకి యత్నించారు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు.. నగరంలోని వివేకానంద పురికి చెందిన వెలిచాల శ్రీరంగారావు కోతి రాంపూర్ బస్ స్టాప్ సమీపంలో మానస వైన్స్ నిర్వహిస్తున్నాడు. మంగళవారం ఉదయం షాపు తెరిచేందుకు క్యాషియర్‌గా పనిచేసే మల్లారెడ్డి రాగా, షట్టర్ గోడ పగలగొట్టి ఉండడంతో అనుమానం వచ్చి వైన్స్ యజమానికి సమాచారం ఇచ్చాడు. రంగారావు వైన్ షాప్ వద్దకు చేరుకొని పోలీసులకు సమాచారం అందించగా, వారు ఘటనా స్థలానికి చేరుకొని చోరీ జరిగినట్లు గుర్తించి దర్యాప్తు ప్రారంభించారు. కౌంటర్‌లోని రూ.35 వేల నగదు చోరీకి గురైనట్లు రంగారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సరిలాల్ తెలిపారు. అలాగే కోతి రాంపూర్‌లో ఉన్న మహాలక్ష్మి వైన్స్ తాళాలు పగలగొట్టి ఉండడంతో గుర్తుతెలియని దుండగులు అక్కడ కూడా చోరీ చేసేందుకు ప్రయత్నించారని, నగదు లభ్యం కాకపోవడంతో వెళ్లిపోయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సీసీ ఫుటేజీల ఆధారంగా ముగ్గురు దుండగులు వైన్ షాప్‌లోకి చొరబడినట్లు గుర్తించి క్లూస్ టీం నిపుణులను రంగంలోకి దింపి ఆధారాలను సేకరించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-AII
★ ప్రముఖ కార్పొరేట్ కాలేజ్ నందు పని చేయుటకు మార్కెటింగ్ అనుభవంగల యువతీ యువకులు కావలెను. జీతం: 35K+TA, అర్హత: గ్రాడ్యుయేషన్, ఏరియా: కరీంనగర్ మరియు పరిసర ప్రాంతాలవారు సంప్ర: 7731069689.
NT-332611

పేరు మార్చబడినది

ముత్యపు సుచిత్ర W/o. **ముత్యపు రమేష్,** H.No. 2-3-108/1, మార్కెట్‌రోడ్, మెట్‌పల్లి టౌన్ & మండలం, జగిత్యాల జిల్లా, నా యొక్క పేరు **ముత్యపు త్రివేణి** W/o. **ముత్యపు రమేష్** గా పేరు మార్చబడినది.

CHANGE OF NAME

★ **Nareddy Sanjeevlu**, S/o. Narayana (Old Name), H.No. 5-46/3, Jyothinagar, Sircilla Town & Mandal, my Name and Father Name was changed as **Nareddy Sanjeeva Reddy S/o Ranga Reddy** (New Name)
NTK-325527

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- కమాన